ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

Bullet Edition

బుధవారం 20 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 2 pm

## తీర్పు రిజర్వు

పట్నం నరేందర్ రెడ్డి కేసులో హైకోర్టు తీర్పు రిజర్వు చేసింది. క్వాష్ పిటిషన్ పై వాదనలు పూర్తయ్యాయి. పట్నం రిమాండ్ ఆర్డర్ ను క్వాష్ చేయాలంటూ ఆయన తరఫున న్యాయవాది మోహన్ రావు వాదనాలు వినిపించారు. విచారణ జరిగింది. ఈవాళ సాయంత్రం తీర్పు వచ్చే అవకాశం ఉంది.



# నరేందర్.. సురేశ్‌కు ఎన్నిసార్లు మాట్లాడారు

ఘటన రోజు ఒక్కసారే చేశారన్న న్యాయవాది

ఆయన తరఫున న్యాయవాదిని ప్రశ్నించిన హైకోర్టు

71 రోజుల్లో 84 కాల్స్ ఉన్నందున అరెస్టు చేయడం సరికాదని

న్యాయవాది మోహన్ రావు వివరణ

మాజీ ఎమ్మెల్యే క్వాష్ పిటిషన్ విచారణ



హైదరాబాద్ : మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి క్వాష్ పిటిషన్ పై హైకోర్టులో విచారణ ప్రారంభమైంది. అరెస్టు సమయంలో పోలీసులు నిబంధనలు పాటించ లేదని ఆయన తరఫున న్యాయవాది మోహన్ రావు వాదనాలు విని పించారు. హత్యాయత్నం కేసు తప్ప మిగిలిన సెక్షన్లన్నీ 5 ఏళ్ల లోపు శిక్ష పడేవే అని వాదించారు. ఘటన జరిగిన రోజు సురేశ్ తో నరేందర్ ఎన్ని కాల్స్ మాట్లాడారని హైకోర్టు ప్రశ్నించింది. ఒక్కసారి మాట్లాడరని వివరించారు. అయితే 71 రోజుల్లో 84 కాల్స్ ఉన్నందుకు అరెస్టు చేయడం సరికాదు అని న్యాయవాది నివేదించారు. అరెస్టు విషయాన్ని కుటుంబసభ్యులకు కూడా చెప్పలేదన్నారు. సుప్రీం కోర్టు తీర్పులను కింద కోర్టు కనీసం పరిగణలోకి తీసుకోలేదు.. అరెస్టుకి ప్రాతిపదిక చూడ కుండానే రిమాండ్ విధించా రన్నారు.



రాజన్న సన్నిధిలో

# సీఎం రేవంత్ రెడ్డి

**రూ.127.65 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం**

**వేములవాడ పర్యటనలో రేవంత్ రెడ్డి, మంత్రులు**

వేములవాడ: సీఎం రేవంత్ రెడ్డి వేములవాడలో పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా ఆయన రాజ రాజేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచ నాలిచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. వేముల వాడలో రూ.127.65 కోట్లతో అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోంది. ఈక్రమంలో ఆలయ సమీపంలో పలు అభివృద్ధి పనులకు సీఎం భూమిపూజ చేశారు. అనంతరం గుడి చెరువులో ఏర్పాటు చేసిన సభలో పాల్గొననున్నారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు పరిహారం పంపిణీ చేయ నున్నారు. నేతన్నల కోసం రూ.50 కోట్లతో నూలు బ్యాంకును సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిం చనున్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ ఒక చీటరే

ఆయనకు సోనియా, రాహుల్ అపాయి మెంట్ ఇవ్వడం లేదు

**సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ కు ఎర్రబెల్లి కౌంటర్ ఇచ్చారు. మంత్రులు ,కాంగ్రెస్ ఎమ్మెల్యేలే రేవంత్ ను పట్టించుకోవడం లేదన్నారు. రేవంత్ కు సోనియా, రాహుల్ అపాయింట్మెంట్ ఇవ్వడం లేదని విమ ర్శించారు. ప్రజలను మోసం చేసి రేవంత్ సీఎం అయ్యారన్నారు. ఏం చేశారని ఏడాదిపాలనపై విజ యోత్సవాలు జరుపుకొంటున్నారని విమర్శించారు.**

ముఖ్యమంత్రిని మంత్రులు,

ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు

తెలంగాణ కోసం ఏనాడైనా పోరాడవా?

నన్ను రాక్షసుడన్నారు

నేను ప్రజల అవసరాల కోసం ఎంతటికైనా తెగిస్తా

బీఆర్ఎస్ నేత యర్రబెల్లి దయాకర్ రావు



హైదరాబాద్ : ముఖ్యమంత్రి హోదాలో ఎవరైనా ఇట్లా మాట్లా డుతారా? ఒక చిల్లరగా.. ఒక చీటర్ గా మాట్లాడినట్టు.. నువ్వు అసలు వాస్తవంగా నువ్వు చీటర్ వేనని బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి అన్నారు. నువ్వు తెలంగాణ ద్రోహి.. తెలంగాణ గురించి మాట్లాడు తున్నావు .. తెలంగాణ కోసం ఏం పోరాటం చేశావో చెప్పమన్నారు. నేను ఒక్కటే అడగదల్చుకున్నా నన్నారు.

**నువ్వు ఆ రోజు రాజీనామా చేశావా?**

ఆ రోజు తెలుగుదేశం ఎమ్మెల్యేలు అందరం రాజీనామా చేశా మన్నారు. రాజీనామా చేయనిది నువ్వు ఒక్కడివేనన్నారు. తెలంగాణ కోసం ఏనాడైనా పోరాటం చేశావా? అని అడిగారు. మేం తెలుగుదేశం నుంచి పోరాటం చేశామన్నారు. ఈరోజు నువ్వు తెలంగాణ కోసం నువ్వు నీతులు చెబుతున్నామన్నారు. కాళోజీ నారాయణరావు నీకు పరి చయమా? అని నిలదీశారు. తెలంగాణ కోసం పోరాటం చేసి నప్పుడు ఎప్పుడైనా కలిశావా అని అన్నారు. నన్నంటడు రాక్ష సుడని అన్నారు. ప్రజల కోసం రాక్ష సుడిని ప్రజల అవసరాల కోసం ఎంత టికైనా తెగిస్తానన్నారు. ప్రజలకు అన్యాయం జరిగితే వదిలిపెట్ట నన్నారు. తెలంగాణలో కేసీఆర్ తర్వాత వరుసగా ఏడుసార్లు గెలిచింది నేనేనన్నారు.

## డ్రగ్ కంట్రోల్ అధికారుల సోదాలు

హైదరాబాద్: హైదరాబాద్లో, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రాంతాల్లో డ్రగ్ కంట్రోల్ అధికారులు సోదాలు నిర్వహించారు. లైసెన్స్ లేకుండా హిమాచల్ ప్రదేశ్ లో తయారుచేసి మేడ్చల్ లో అమ్ముతున్న 'ఫెరోజ్ ఎక్స్ టి' అనే మందును గుర్తించారు. బాకారం గాంధీ నగర్ లో జ్వరం తగ్గు తుందని విక్రయిస్తున్న తులసి లీఫ్ చూర్ణం, కిడ్నీలో రాళ్లు తగ్గుతాయని విక్రయిస్తున్న యురిసిస్ కిట్ అనే ఆయుర్వేదిక్ మందులను గుర్తించారు. ఈ తనిఖీల్లో మేడ్చల్, గండి మైసమ్మ, ముషీరాబాద్ డ్రగ్ ఇన్స్పెక్టర్లు బి.మౌనిక, ఎం హేమలత, రేణుక, తదితరులు పాల్గొన్నారు.



# విచారణ 26కు వాయిదా


**గ్రూప్1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్లు**

హైదరాబాద్ : గ్రూప్-1 నోటిఫికేషన్‌పై దాఖలైన పిటిషన్లను హైకోర్టు బుధవారం విచారించింది. విచారణ అనంతరం తదుపరి విచారణను నవంబర్ 26వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. జీవో-29, ట్రాన్స్‌జెండర్ రిజర్వేషన్లు, లోకల్, నాన్ లోకల్ అంశాలపై దాఖలైన పిటిషన్లను హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. కోర్టు తీర్పు వెలువడే వరకు గ్రూప్-1 ఫలితాలు విడుదల చేయొద్దని పిటిషన్ల తరపు అడ్వకేట్స్ డివిజన్ బెంచ్‌ను కోరారు. ఇందుకు జడ్జిలు అంగీకరించారు. అయితే అన్ని కేసులు కలిపి వింటామని జడ్జిలు చెప్పారు. అన్ని పిటిషన్లను అదే వారంలో కంప్లీట్ చేద్దామని జడ్జిలు చెప్పినట్లు సమాచారం. ఈ పిటిషన్లపై కౌంటర్‌లకు ప్రభుత్వ తరపు అడ్వకేట్లు సిద్ధంగా ఉండాలని జడ్జిలు చెప్పారు. వాదనలకు పిటిషనర్ల తరపు అడ్వకేట్ సుధీర్‌కు కూడా అవకాశం ఇస్తామని జడ్జిలు వెల్లడించారు.

# కుంగిన బిల్డింగ్ కూల్చివేత

**డీఆర్ఎఫ్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి సిద్ధిఖ్ నగర్ భవనం వద్ద చుట్టుపక్కల వారి తరలింపు**

**సెల్లార్ కోసం ఓ యజమాని తవ్విన గుంతలు**



హైదరాబాద్ : గచ్చిబౌలి సిద్ధిఖ్ నగర్ లో కూల్చి వేతలు ప్రారంభించారు. హైడ్రా బాహుబాలి మిషన్ తో డీఆర్ఎఫ్ అధికారులు కూల్చివే స్తున్నారు. పక్క ఇంటి యజమాని సెల్లార్ కోసం గుంతలు తవ్వడంతో ఐదంతస్తుల భవన కుంగిపోయినట్లు తెలుస్తోంది. దీంతో చుట్టుపక్కలవారిని ఖాళీ చేయించి కూల్చివే తలను చేపట్టారు. కూల్చివేతల సమయంలో ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసు కున్నారు. పోలీసులు, ఫైర్ సిబ్బందితోపాటు అంబులెన్స్ ను అందుబాటులో ఉంచారు.